# SRI GURUBHYO NAMAHA-GURUJNANAM
# "5th ANNIVERSARY CELEBRATION"

Vidya Tadanki:

🙏గురు వందనాలు

ఈ రోజు పరమ పవిత్రమైన రోజు .

మనమందరం ఒక గురుమూర్తి ద్వారా అందరము ఒకటిగా కలిసి పయనిస్తున్నాము వారి అడుగు జాడలల్లో !

5 సంవత్సరాలు ఎలా గడిచిపోయాయో తెలియదు .

It’s very gratifying !🙏 There are multiple people who have worked and are working silently , tirelessly and supporting , I can seek elders blessings , bless the youngsters .🙏

Each students bhakti towards guruvugaru is what is sustaining this gurukulam and each one is learning a lot during this journey .

🙏Let’s all come together to offer our humble prannaams to Sri Guruvugaru in few hours .

In his busy schedule especially after a long pravachanam to able to give us time is our blessing!

Happy 5 th Anniversary celebrations to each one of you !

Like in school days I wish there chocolates to distribute😊

But I am positive the kavitalu, songs, writings that you all share today will be sweeter than chocolates.

వుంటాను మీ విద్య

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹
Sharada:

గురు పౌర్ణిమ నాడు , గురువు గారి ఆశీర్వచనాలు ఏంతో సంతోషం కలిగించాయి. 🙏

🙏 బిడ్డల మనస్సు తెలుసుకొని అమ్మ కడుపు నింపుతుంది. అదే విధంగా మన గురుజననం గురుభ్యోనమః గురుకులం లో కూడా మనకి అందుబాటులో పిల్లలకి ఏమి కావాలో  అడగకుండానే అమ్మ గా (విద్య గారు ) ఏది పెడితే బాగుపడతామో ,మన ఇష్టా ఇష్టాలను తెలుసుకొని,తటి లేపుతూ , తప్పులు సరిచేస్తూ ,ఎప్పటికి అప్పుడు మన సాధన కు ఉపయోగపడే విడియోలు , శ్లోకాల తో, గురు వాక్యాలతో , గురు దర్శణం చేయిస్తూ శ్రీ అన్నపూర్ణగా వడిస్తున్నారు.
మన సంస్కృతి సాంప్రదయాలు నేర్చుకునే విధంగా  , పుస్తకాలు ఆవిష్కరణ కార్యక్రమం, ఏమన బాధలు వుంటే ఉపశమానికి మార్గాలు ఉన్నాయి అని గురువుగారి కృపా మార్గం లో నడిపిస్తూ కుటుంబ పెద్దగా భాద్యత స్వీకరించి , అందరికి వెనువుండి ధైర్యం ఇస్తూ ఉంటారు.
ధర్మం  ప్రచారం ఎంత ఎక్కువ జరుగుతే దేశం మరియు ప్రజలు  అంత సుభిక్షంగా వుంటుంది అన్న గురువుగారి మాట ప్రేరణ గా తీసుకుని గురుజననం గురుకులం నెలకొల్పి అయిదవ  వార్షికోత్సవం వచ్చేసరికి గురుభ్యోనమః గురుకులం నుండి గురుభ్యోనమః క్షేత్రం లా మారిపోయింది అని అనిపించేటటు చేసిన విద్యగారికి హృద్య పూర్వక నమస్సుమాంజలి.
ఈ గ్రుప్ లో వుండి అద్భుతం మైన జ్ఞానం అందరితో పంచుతున్న గ్రుప్ సభ్యులు అందరికి ధన్యవాదాలు.
Feeling blessed to be part of this group 😀
( Is there anyone in the group who didn't get personal call from Vidya garu. I am sure None , thank you for ur precious time , efforts & Gurujnanam Vidya Garu)

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Shiva Rani:

🙏గురువుగారికి ,🙏అమ్మవారికి నా హృదయ పూర్వక పాదాభివందనములు .పెద్దలకు నా నమస్కారములు .నా తోటి సహ సఖులకు అభినందనములు .

శ్లో ||దివి భూమౌ తథా కాశే బహిరంతశ్చమే విభుహు
యో విభా త్య వ భాసాత్మా తస్మై సర్వాత్మనే నమః ||
సర్వ రూపభూతుండును సర్వ వ్యాపకుడునగు ఏ చిదాత్మ భూమియందును అంతరిక్షము నందును అకాశమునందునుఏక రూపుడై ప్రకాశించు న్నాడో అట్టి బ్రహ్మమునకు నమస్కారము .

🌷గురుభ్యో నమః పంచ వర్ష సంస్కార విద్యను మీఅందరితో పంచుకొందామని కొన్ని మాటలు.

🌷ఈ రోజు వ్యాస పూర్ణిమ .వ్యాసుడు ప్రకటించిన గురువు మన గురువు . అదెలాగంటే ? మనం నిత్యం దేవ పూజ ,పితృ స్మరణ,భూతదయ ,అతిధి ని,అబ్యాగతుడిని శక్తి కొలది ఆదరిస్తాము.ఇవన్నీ త్యాగ భావనతో చేస్తాము .మనకు రాని విద్య ఋషి స్మరణ .మరి చెయ్యాలి మరి ఎలా ? మత్స్య పురాణంలో కథ .ప్రళయ కాలంలో సప్త ఋషులను,కాబోయే వైవస్వత మనువు (సత్యవ్రతుడు )వును, సర్వవిద్యలను, తరువాత సృష్టికి కావలసిన బీజములు ఒక నావలో ఉన్నవి .ఆ నావ జలదాటికి ఊగుతోంది దానిని స్థిరంగా నిలపటానికి పరమాత్మ మత్స్య రూపం దాల్చి వచ్చి మత్స్య పురాణం చెప్పాడు .అలా ఋషులను మరిచిన కలికాలంలో కొట్టుకుపోయే మనకు పరమాత్మ ప్రకటించిన వ్యాస స్వరూపుడైన బ్రహ్మ శ్రీ సమన్వయ సరస్వతి సామవేద షణ్ముఖ శర్మ గారు మన గురువయ్యారు .

🌹శివాయ గురువే నమః .ఈ మాట సత్యమనిపిస్తుంది .పరమేశ్వరా నువ్వే గురువై మమ్ము అనుగ్రహించు అని కోరుకొంటే గురుభ్యో నమః ద్వారా ఈశ్వర చైతన్యాన్ని ప్రేరేపించే గురువును ప్రసాదించాడు పరమాత్మ .
ఇంకేం కావలి మనకు ?

*ఐతే మనం ఐదు సంవత్సరములు ఏం నేర్చుకోన్నాము?

ఇది ఇది అని ,ఆది ఇది అని ,ఏది ఎందులోది అని తెలుసుకోగలిగాను.

🌹ఇది పరబ్రహ్మ తత్వ విషయము ఇది ఇది అని అర్థం చేసుకోగలిగాను .

ఇది కథలోని అంశం అని ,అది పరతత్వం అని తెలుసుకోగలుగుతున్నాను.

ఆది  పురాణమా  ,ఉపనిషత్తా ,వేదమంత్రంమా ఏది ఎందుకు అని అర్థం అవుతున్నది .

🌹గురుదేవులు  పునాది లేని నాకు పునాది వేసి నన్ను ప్రోత్సహించారు.

🌹*ఐతే ఐదు సంవత్సరములు ముందు ఎలా ఉన్నాను ,ఏం  నేర్చుకోన్నాను?యోగా వాసిష్టం లోని

శ్లో|| భారో అవివేకినః శాస్త్రం భారో జ్ఞానం చ రాగిణః,

అశాన్తస్య మనో భారో భారో అతత్త్వ విధాం వపుహు ||

అంటే వివేక జ్ఞానం లేనివారికి శాస్త్రం భారమగును .వైరాగ్యం లేనివారికి జ్ఞానము భారమగును .తత్వ జ్ఞానం లేనివారికి శరీరమున్ను భారమే యగును . అలా భారమైన బ్రతుకు ఈడ్చాను .అప్పుడు జడ బ్రతుకు ,ఇప్పుడు నా బ్రతుకు చేతనత్వం అనిపిస్తుంది .

🌹*గురు స్వరూపులైన  బుద్ధి ప్రధాన దేవతలు గణపతి ,హయగ్రీవ స్వామి ,సుబ్రమణ్య స్వామి, ,సరస్వతి, దక్షిణామూర్తిని కొలుచుకుంటూ ,నిత్యం గురుబోధలు మననం ,విచారణ ,శ్రవణం చేస్తూ గురువు ను జ్ఞాన బుద్ధిని ధర్మ బుద్ధిని  ప్రసాదించమని కోరుకుంటూన్నాను.  స్వస్తి .🌷

ఇందుర్తి శివ రాణి .

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Madhavi N:

Vidya garu bhagavanthudu mee dwara endariko upayogakaramaina valla jeevithalni prabhavitham chese gnyananni istunnadu. Meeku enni

abhinandanalu cheppinaa takkuve🙏🙏🙏

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Anil G:

@Vidya Tadanki Gurugyanam Garu- we will repeating ourselves everytime, no words to describe your commitment@Madhukar garu 👏 Thank you for all the efforts. . @Pavan- Kudos to your passion, God bless you. @Anusha garu- thank you for your support for the website. Thank you all to the numerous team to have made this journey so fruitful....Vasu garu, Venkat garu, Chandra Malladi garu, Sai garu, Meenakshi garu, Santhi Akella garu, Padma Achanta garu, Mallika garu, Raghu garu, Himaja garu, Madhavi garu, 'DJ' garu, 'Amma' garu....inka endaro...andariki subhakanshalu....Wish we can do a video call to see each other soon...I think we are all "related" to one another in a true sense

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Siri Balu:

హృదిలో గురువులను నిలుపుకుని ., వారి మాటను మంత్రముగాను. వారి భోధను స్మరణగా స్మృతిగా మలచుకొని గురువుల కృపా కటాక్షములను అందుకుంటున్న జన్మలు ......

నిత్య "గురుపూర్ణిమలే ".🙏

శ్రీ శివాయ గురవే నమః

అతి పురాతనమై ఆ శివుని సంకల్పమే......

వట వృక్షమనే ఈ జగత్తుగా విశ్వమంతా వ్యాపించినది.

అల్ప జీవులు , పక్షులు చెట్టును ఆశ్రయించి అవసరాలు తీర్చుకుని కాలములోకి వెళ్ళిపోతున్నాయి.

బుద్ధి జీవులు మాత్రమే వృక్ష మూలములో ఉన్న

ఆ యోగీశ్వరేశ్వరుని  ఆశ్రయించి చెట్టును నాటినందులకు .,సేద తీరి ,పండ్లు తిని ,విశ్రాంతి తీసుకునే అవకాశము కలుగ చేసినందులకు ...

🙏కృతజ్ఞతను తెలియచేయాలని ఆశ్రయించి తరించిపోతున్నారు.

ఓ మనసా!!

ఆ దక్షిణా మూర్తి ఉపాధి అనే వటవృక్షము ఇచ్చాడు. ఇంద్రియాలతో అవసరములు తీర్చుకుంటూ .......... షడూర్మిలకోసమే బతికేస్తూ .... అల్పజీవులలాగ  ....

జనన మరణాలలో వచ్చి.,

 " కాలములో " కలసిపోకు .

కృతజ్ఞతా భావముతో .... ఉపాధిలోనే మూలమై ఉన్న

ఆ ఆత్మ స్వరూపాన్ని ..... భక్తి ,జ్ఞాన వివేక ,వైరాగ్యములతో చేరువవు.

ఇంద్రజాలమును సృష్టించిన వాడే .....

ఆ  ఇంద్రజాలమును గురించి వివరించగలడు. ఆ భ్రమ నుండి విముక్తిని కలిగించగలడు.

మాయా జగత్తును కాక ......

జగత్తును సృష్టించిన

దక్షిణామూర్తిని  ఆశ్రయించు.

ఆశ్రయించి దర్శించు.

దర్శించి తరించు.

కాలములో లయము కాక కాలుడితో  ఏకముగా నిలిచిపో !!

తపించి తరించడమే

మానవ జీవిత లక్ష్యం.ఈ గురువే నీ గురుపై తన వద్దకు చేర్చడానికే దారులు వేశారు.

శ్రీ మాత్రే నమః

సిరిబాలు

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Shubhashini:

నాకు ఇవాల మా స్నేహితురాలు ఇంట్లో బ్రహ్మ కమలం పూసింది. గురువు గారి ప్రవచనం విన్న వెంటనే దాని దర్శనం కలిగింది. అయితే అది చూసిన వెంటనే నాకు కలిగిన భావన మన మనసు కమలాని గురువు గారి పాదాలకు సమర్పస్తే మనకి గురుస్వరుపిని అయిన లలితమ్మ దర్శనం ఇస్తుంది.
మనం ఏ జన్మలో చేసిన పుణ్యమో ఇవల మన అందరికి గురువు గారి అశ్విరవచ్చనాలు దొరికాయి.

🙏🙏🙏
🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹
గురుదేవుల పాదపద్మములకు సాష్టాంగ ప్రణామములు. 🙏
లౌకిక విషయాలలో పడి కొట్టుమిట్టాడుతుంటే, తమ మధుర వాక్కుల ద్వారా, అమోఘ ప్రవచనాల ద్వారా ఈ జీవుడిని ఆధ్యాత్మికం వైపు తిప్పి మన గురువుగారి కరుణకు, వాత్సల్యానికీ సర్వదా కృతజ్ఞడను. ఇది ఏ జన్మ పుణ్యమో. 🙏

ఆ దారి నుండి జారి పోకుండా ఈ గురుభ్యోనమః లోని గొప్ప గొప్ప సాధకుల సత్సంగం దొరకడం మరో అదృష్టం. ఎప్పటికప్పుడు తమ వాక్కులతో, చేతలతో, అవిరామ కృషితో ఇంకా ఇంకా ఎదగాలి అన్న స్ఫూర్తినిస్తున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు. 5వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు. 🙏
🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹
Mallika:
when Satish Dhavan Gaaru was ISRO Chairman, and Abdul Kalam was working under him, Abdul Kalam wrote in his book saying Mr.Dhavan went himself to address media when Satellite failure happened, But he sent Abdul

kalam to media when success happened next year. True leaders are like that as per Abdul Kalam. we all are under such True Leader Vidya Gaaru who gives our names for good and she takes lead for any Responsibility. we all are blessed with Her vision, dedication and good heart. Once again Thank you Vidya Akka for your mentorship to take us to Guruvu gaari margam🙏🙏🙏

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹
Rajeswari T:

🌷🌷🌷🌷🌷

గురుదేవుల పాదపద్మములకు నమస్కారములు 🙏

🔷గురువుగారి ప్రవచనాలతో నా దినచర్య ప్రారంభమై , ప్రస్తుతం లలితమ్మ నామాలతో రోజంతా గడపడం, నాకు ఈ భాగ్యం ప్రసాదించిన గురుకృప

నా అదృష్టము.

🔷గురుభ్యోనమః గురుకులం అద్భుతంగా విద్యాగారి ఆద్వర్యములో

జరుగుతున్నందుకు  మనస్సునిండా

సంతోషం.

🔷గురువుగారు గురువుగారే , సదా

సర్వాద గురువుగారి కరుణకు

కృతజ్ఞురాలును.

🔷గురుపౌర్ణమికి మన గురుకులం

సభ్యులందరికి శుభాకాంక్షలు.


🔷గురువుగారిని చూసిన ఆనందం,

**కంచి మహాస్వామి గురువుల గురించి**

**శ్రవణం ఈ గురుపౌర్ణమి నాడు మనందరి భాగ్యము.**

🌷🌷🌷🌷🌷

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹




**@Vidya Tadanki this is what you do** 👆

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

**Sai Varanasi:**

👏👏👍

**Can't agree more** 😊

**Congratulations to all of us in accomplishing five years of togetherness ,in the most needed and essential part of our lives.**

“Ee saadhana unte anni unnatte

Edi leka pote yenni unna , yemi lenatte!!”

Is my take🙏

I will be indebted to Vidya for starting this school and also giving me an opportunity to “welcome” Gurugaaru, (via a phone conference), within a few months of having joined the school!

I feel very blessed and happy to share that “ welcome speech “ from June 2018 👇

Gurugaari ki welcome ,speech,

June 8th 2018!

అందరికి నమస్కారములు 🙏

జగత్ గురు ఆదిశంకరాచార్యుల వారు ,గణపతి వందన చేసి “కనక ధారా “

స్తోత్రం మనకి ప్రసాదించారు ,

మనం కూడా ఆ వందన చేసుకుని

గురువుగారి “కరుణ ధారా “ కి పాత్రులం అవుదాం .

“వందే వందారు మందారమిందిరానంద కందలం

అమందానంద సందోహ బంధురం సింధురాననమ్ “🙏

శివాయ గురవే నమః 🙏

శ్రీ “గురుభ్యోనమహ “ విద్యాలయానికి ,హార్దిక స్వాగతం, గురువుగారు 🙏

మా  మనసులలో పలికే భావాలు ,

ఈ మాటలనే పుష్పాల  ద్వార సమర్పించుకుంటాము ..

తప్పులు మన్నించెదరు ....

"చదువు" నేర్పే వాడు అధ్యాపకుడు

చదువులలో మర్మము తెలిపే వాడు గురువు

చీకటిలో దీపం అవసరం అని చెప్పేవాడు అధ్యాపకుడు

"అచ్చపు చీకటి " తొలగించే వాడు గురువు

భగవంతుడిని నమ్ము ,అని చెప్పేవాడు అధ్యాపకుడు

"అవ్వల " ఉన్న వాడికై దారి చూపించే వాడు

గురువు సందేహం తీర్చేవాడు అధ్యాపకుడు

సందేహం లేకుండ చేసేవాడూ

గురువు ఈ “జన్మ” తీర్చి దిద్దుకునే లాగ, చేసేవాడు

అధ్యాపకుడు ,

మరో జన్మ  లేకుండా చేసేవాడు

గురువు ఆదేశాలు చెప్పేవాడు అధ్యాపకుడు

ఆచరించి ,అనుభవించి, నడిపించేవాడు  గురువు

గురువు లేని జీవనం బరువు 🙏

ఈ " జీవుడి వేదన "  పలికించిన మీకు

నమస్సుమాంజలు 🙏🙏🙏

నా  జన్మ  సార్థకం  అయింది  అనటానికి  నిదర్శనం

మిమల్ని  అహ్వానించే  అదృష్టం దొరకటం 🙏

అందుకోండి  మా  హృదయపూర్వక  స్వగతం !

సర్వం శ్రీ గురు చరణారవిందార్పణం  అస్తు 🙏

🙏🥀👣🥀👣🙏

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Gayatri:

శ్రీ గురుభ్యోనమహ 🙏

పూజ్య గురువుగారి ప్రవచనాలు విని ఎంతో ప్రభావితమవుతున్నాము గత కొన్ని ఏళ్లుగా. ఈ కుటుంబములో సభ్యులమయ్యాము మూడేళ్ల  క్రితం . జీవితంలో వచ్చే మార్పులకి సమతలమైన స్పందన ఇక్కడి సత్సాంగత్యము వలన కలిగింది.  గురువుగారి ప్రవచనాల ప్రవాహ తీరాన మొలకెత్తి ఇంతై, అంతై ఎదుగుతున్న ఆధ్యాత్మిక వనమీ గురుభ్యోనమహ శిష్య బృందం. పూజ్య గురువుల ఆశీస్సులతో, మీ అందరి సత్సాంగత్యంతో ఇంకా ఎంతో నేర్చుకోవాలని ఆశిస్తున్నాము. విద్యగారి లాంటి మార్గదర్శకుల వలన ఈ భాగ్యం కలిగింది.

అందరూ కుటుంబ సభ్యులలా అనిపిస్తారు. ఇంకా ఎంతో నెర్చుకోవాలి సమిష్టిగా 🙏

గాయత్రీ , సుధాకర్

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Madhuri:

ఈ గురుభ్యోనమహ గురుకులం ఒక కుటుంబం. గురు బంధువులతో కూడిన సత్సంగం. చెయ్యి పట్టుకుని వాత్సల్యంతో నడిపించే ఈశ్వర స్వరూపులయిన తండ్రి వంటి పూజ్య గురువు గారి పర్యవేక్షణలో 5 సంవత్సరాలు ఎంత అద్భుతంగా గడిచాయో మాటలలో చెప్పలేము.

గురువర్యా కృపాసాగరా

మీ అమృత వాక్ ధార

మాకు జ్ఞానజీవధార

ముక్తి మార్గ వెలుగు ధార

సరస్వతి రూపధరా

లలితశివజ్ఞానధారా

కరుణాసింధు ధారా

ఇవియే శతకోటి ప్రణామములు🙏🙏🙏🙏

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Prasanna:

I feel blessed to be part of this group andi...learning a lot from each and everyone of you who post here and also those who participate In Murali...Guruvugaru cheppinavi vinadamekadu patinchali Ane sadhana margam lo vunnanu mee andari paroksha prathyaksha porthsaham tho inka ekkavalisina metlu chalaa vunnai.... guru krupadhara mana andarimeeda kuravalani korukuntu 🙏

Prasanna

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Srilatha:

పలికే ప్రతి పలుకు శ్రీ గురువుల కటాక్షము
మెదిలే ప్రతి భావన సద్గురువుల అనుగ్రహము
వెలిగే ప్రతి దీపిక సుజ్ఞానమూర్తి ప్రకాశము
కదిలే ప్రతి స్పందన అపర శంకరుల వీక్షణము
నడిచే ప్రతి అడుగు గురుపాదముల మార్గదర్శనము
గడిచే ప్రతి ఘడియ గురువచనా శ్రవణము

చేసే ప్రతి సాధన గురువర్యుల ఆచరణము

చేరే ప్రతి మజిలీ గురువరేణ్యుల ప్రభోదము

అహమును వదలి అహమే నీవని తెలిపే ప్రవచన ఝరి

వాగ్విభూషణముతో సామగానముజేసేటి సామవేద లహరి

సనాతన ధర్మప్రతిష్టాపనజేయు షణ్ముఖ విహారి

వ్యాస కావ్య సుధలు పంచగ అవతరించిన మురారి

వందనము అజ్ఞాన చీకట్లను తరిమిన గురువులకు

వందనము జ్ఞాన జ్యోతులు వెలిగించిన గురువులకు

వందనము మరు జన్మ ప్రసాదించిన గురువులకు

వందనము మాతా పితరులుగ అవతరించిన గురువులకు

శిరసా నమస్సులు మా శ్రీ గురు దంపతులకు

శ్రీలత శ్రీనివాస్ శ్రీలేఖ్య, హైదరాబాద్

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹

Rama Jyanthi:

Guru Poornima greetings to all. I joined in 2018 but feels like I know you all for ever. Thanks to Vidya for her tireless efforts. Today's short program with Guruvugaru was wonderful. Vidya, Madhukargaru, and Uma Tapasvi Garu accurately depicted our collective feelings. Vidya, can you share a few thoughts on how the school evolved? Did you have Murali from the beginning? Did you start with the mananam concept which is very unique and different from many other groups? Do share when u have a minute. Here is wishing pragati in our sadhana. 🙏

🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹🌹